# అధికార దాహంతో బీజేపీ ఓట్లు, సీట్లను దొంగలిస్తోంది

ఎంపీ అనిల్ కుమార్ యాదవ్



విశ్వంభర, ముషీరాబాదు : అధికార దాహంతో బీజేపీ దేశవ్యాప్తంగా ఓట్లు, సీట్లను దొంగలిస్తోందని ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. సోమవారం హైదరాబాదు ముషీరాబాదులో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలకు అవగాహన శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ ఓట్లను దొంగతనం చేసి రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తోందని పేర్కొన్నారు. ఓట్ల చోరీని అడ్డుకునేందుకే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అధిష్టానం చేపట్టిందని వివరించారు. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికల్లో కూడా ఓట్ల చోరీ జరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీట్ల దోపిడీకి పాల్పడిందని విమర్శించారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల జరిగిన నీట్ పరీక్ష పత్రం లీక్ ఘటనతో విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిందని ఆరోపించారు. గతంలో కూడా అనేక పోటీ పరీక్షల పత్రాలు లీక్ కావడం వల్ల నిరుద్యోగుల జీవితాలు దెబ్బతిన్నాయని తెలిపారు. దేశ ప్రజలు నిరాశలో ఉన్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని రాహుల్ గాంధీ సారథ్యంలో అధికారంలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అరవింద్ కుమార్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ జాన్, ముషీరాబాద్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు సంగపాక వెంకట్, లింగాల శ్రీకాంత్ గౌడ్, నరేందర్, రహీం, మధు, రమేష్ యాదవ్, నవీన్, మాజీ కార్పొరేటర్లు వాజీద్ హుస్సేన్, ఆర్. కల్పన యాదవ్, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లవెల్లి అంజిరెడ్డి, సీనియర్ నాయకులు డి. వెంకటేష్, జి. గోవింద్, మురళీ మోజేస్, పెండం శ్రీనివాస్ యాదవ్, గుర్రం శంకర్, నైశదం సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ఖచ్చితత్వం కాపాడటం బీఎల్ఏల బాధ్యత

ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు



విశ్వంభర, హైదరాబాదు : ఓటర్ల జాబితా ఖచ్చితత్వం కాపాడటం ప్రతి బీఎల్ఏ బాధ్యతని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు అన్నారు. హైదరాబాదు అంబర్‌పేట నియోజకవర్గంలో సోమవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మార్గనిర్దేశం చేశారు. అంబర్‌పేటలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకతను కాపాడడంలో తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించేలా శిక్షణ ఇచ్చారు. అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. సి. రోహిన్ రెడ్డి బీఎల్ఏలకు పలు సూచనలు చేశారు. సర్ ట్రైనర్ వరలక్ష్మి సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలను వివరించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని, తప్పులు, లోపాలను గుర్తించి సరిదిద్దాలని, ఓటర్ల హక్కులను పరిరక్షించాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఎస్ఐఆర్ ప్రక్రియ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మోతా రోహిత్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పని తీరుపై ప్రజావాణిలో రెమడాల ఫిర్యాదు



విశ్వంభర, త్రిపురారం: త్రిపురారం మండలంలో త్రిపురారం గ్రామపంచాయతీ నందు మిషన్ భగీరథ పనితీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా ప్రజావాణిలో త్రిపురారం బిజెపి పార్టీ మండలాధ్యక్షుడు రెమడాలా రమేష్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. గ్రామపంచాయతీఅధికారులు నిర్లక్ష్యపు సమాధానం మరియు మిషన్ భగీరథ పై చేసిన పనులపై ప్రశ్నలను సంధిస్తూ కలెక్టర్కు వినతిపత్రం అందచేశారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా నల్లా నీళ్లు రావడం లేదు ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నిచారు.

## విద్యార్థుల తల్లితండ్రులను వేధించవద్దు

విశ్వంభర, మిర్యాల గూడ: విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్న సంద ర్భంగా విద్యార్థులను, వారి తల్లిదం డ్రులను డబ్బుల కోసం ఇబ్బంది పెట్టొద్దని బీసీ జేఏసీ మిర్యాల గూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. విద్యాసంస్థ లు ప్రారంభం అవుతున్న సందర్భంగా ముఖ్యంగా కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులను పుస్తకాల పేరుతో యూనిఫామ్ పేరుతో వేధించవద్దని ఒకసామాన్యుడు పాఠశాలలో చేరాలంటే భయపడే పరిస్థితి మన తెలంగాణ రాష్ట్రంలోనెలకొన్నదని ఇది అందరి సమిష్టి బాధ్యత అని దీనిపై ముఖ్యమంత్రి మంత్రులు కూడా మాట్లాడాలని విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని లింగం గౌడ్ అన్నారు. ఫీజులో వసుల విషయంలో వేధింపులకు గురి చేయకుండా అప్రమత్తంగా ఉండాలని ఉండాలని బంటువెంకటేశ్వర్లు ముదిరాజ్ కాలేజీ యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.

## గౌరీశంకర ఆలయ కమిటీ చైర్మన్‌గా లింగం గుప్తా



విశ్వంభర, ముషీరాబాదు : దేవాలయాల అభివృద్ధికి సీఎం రేవంత్రెడ్డి అంకిత భావంతో పనిచేస్తున్నారని ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాదు ముషీరాబాదు శివాలయం చౌరస్తా వద్ద గల ప్రసిద్ధిగాంచిన గౌరీశంకర ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా లింగం గుప్తా, ధర్మకర్తలు బాధ్యతలు స్వీకరించి ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ధర్మకర్తల మండలికి నియామకపత్రాలను అందజేసి మాట్లాడారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా ధర్మకర్తల పాలక మండలి క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిం చాలని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ లింగం గుప్తా ధర్మకర్తలను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, పార్టీ రాష్ట్ర నాయకులు అంజిరెడ్డి, వెంకటేష్, జనిగె శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ కమిటీ కార్యదర్శి రామకృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు పట్నం నాగభూషణం గౌడ్, బీజేపీ నాయకులు నవీన్ గౌడ్, బద్రినారాయణ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీధరాచారి, నాయకులు శివముదిరాజ్, సంగిశెట్టి రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ఉద్యమకారులకు న్యాయం చేయాలి



విశ్వంభర, అంబర్ పేట : తెలంగాణ రాష్ట్రం ఒక్క పార్టీ వల్ల కాదు, ఉద్యమ కారుల త్యాగాలతో సాధ్యమైంది, వారికి తగిన న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, ఉద్యమకారుల కేకే కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి, ఉద్యమకారుడు శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. హైదరాబాదు అంబర్ పేట న్యూ పటేల్ నగర్‌లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆత్మీయ సమావేశం జరిగింది. అంబర్పేట నియోజకవర్గ అధ్యక్షుడు బి.వి. రమణ,పెంటం నరసింహ, సి దేవానంద్ అధ్యక్షతన వారు మాట్లాడుతూ ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారికి రాజకీయ, సామాజికంగా సముచిత స్థానం కల్పించాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని డివిజన్లలో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. మోతే శోభన్ రెడ్డి, సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని విస్మరించడం సరికాదని, తగిన న్యాయం జరగకపోతే మళ్లీ ఉద్యమాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు పులి జగన్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, యాసిన్ షరీఫ్, శోభారాణి, శారద గౌడ్ న్యాయవాది శారద గౌడ్, డాక్టర్ సులోచన , మాధవ్ పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కల్నల్ సంతోష్ బాబు త్యాగం మరువలేనిది

ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



విశ్వంభర, సూర్యాపేట: మహావీరచక్ర కల్నల్ బిక్కు మల్ల సంతోష్ బాబు త్యాగం మరువలేనిదని ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, దేశ సేవ కై , మాతృ భూమి రక్షణ కు ముందుకు రావాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. మహావీరచక్ర కల్నల్ సంతోష్ బాబు ఆరవ వర్ధంతిని సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నల్ సంతోష్ బాబు చౌరస్తాలో ఆయన విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పూర్వ సైనికుల ఆధ్వర్యంలో సంతోష్ బాబు విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది లు పాల్గొన్నారు. ఆర్మి సంప్రదాయంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాల్వాన్ లోయలో చైనా జవాన్ లతో జరిగిన యుద్ధంలో కల్నల్ సంతోష్ బాబు వీరమణం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ వెంకటయ్య, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కొణతం రాజేష్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, నాగుల వాసు, కల్నల్ సంతోష్ బాబు సతీమణి బిక్కుమల్ల సంతోషి, కల్నల్ సుంకరి శ్రీనివాసరావు రిటైర్డ్, ఎక్స్ సర్వీస్ మెన్ మేజర్ బిఎస్ఎన్ స్వామి, సుబెదార్ నీరజ్ దుబె రిటైర్డ్, హవల్దార్ సాగర్ దులాసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెబల్ శ్రీను, మన్నెం మల్లేష్ యాదవ్, ఆలేటి మాణిక్యం, గడ్డం వెంకన్న, నరేందర్ నాయుడు, రుక్మారావు, పాండు రంగాచారి తదితరులు పాల్గొన్నారు. కల్నల్ సంతోష్ బాబు ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి సంతోషి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు,తోట శ్యామ్ ప్రసాద్, బిక్కుమళ్ల కృష్ణ, చల్లా లక్ష్మయ్య, మిట్టపల్లి రమేష్, సోమ ప్రవీణ్,యామా సంతోష్, బెలిదె శ్రీనాథ్, పాల్గొన్నారు.

## మా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

బేగంపేట ఉపాధ్యాయులు ప్రచారం



విశ్వంభర, రామగిరి సెంటినరీ కాలనీ : మా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండని బేగంపేట జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఆధ్వర్యంలో 9వ, 10వ తరగతి విద్యార్థులను బేగంపేట పాఠశాలలో చేర్పించడానికి సమావేశం నిర్వహించారు. తమ పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసించే వారికీ గతంలో మాదిరిగా విమానంలో వైజాగ్ కి విహారయాత్ర కు తీసుకువెళ్లుతామని గణిత ఉపాధ్యాయులు మల్కా రాంకిషన్ రావు హామీ ఇచ్చారు. ఇక విద్యార్థులందరికీ ఉచితంగా రాను, పోను ఆటో సౌకర్యం కలిపిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు రీడింగ్ కార్నర్ మెటీరియల్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయులు మల్కా రాంకిషన్ రావు, పద్మజ, శ్రీనివాస్,సంపత్ కుమార్, గీతారాణి, మంగ, శ్రీదేవి, స్వరూప, పిఈటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొప్పుల వెంకట్ రెడ్డి

విశ్వంభర, పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా కొప్పుల వెంకట్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)గా విధులు నిర్వహించిన కొప్పుల వెంకట్ రెడ్డికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పదోన్నతి లభించడంతో పెద్దపల్లి జిల్లాకు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను కలుసుకున్న కొప్పుల వెంకట్ రెడ్డి, ప్రజలకు పారదర్శకమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని

## ఉన్నత విద్యతో పేదరికానికి చెక్ : ఆర్ కృష్ణయ్య



విశ్వంభర, విద్యానగర్ : విద్యాభివృద్ధి పెరిగిన కొద్దీ పేదరికం తగ్గి, భవిష్యత్ తరాలకు సబ్సిడీ పథకాల అవసరం ఉండదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య తెలిపారు. హైదరాబాదు విద్యానగర్ బీసీ భవన్‌లో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ఇంజనీరింగ్, మెడిసిన్, పీజీ వంటి ఉన్నత విద్యలు చదివే వారి సంఖ్య పెరిగితే ఆదాయం కూడా పెరుగుతుందని చెప్పారు. తద్వారా సబ్సిడీ, విద్యా పథకాలపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు మెరుగుపడ్డాయని, పోషకాహారం, గుడ్లు, పండ్లు, వారానికి రెండుసార్లు చికెన్, ప్యూరిఫైడ్ తాగునీరు, బెడ్స్, దుప్పట్లు వంటి సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ హాస్టళ్లలోనే చేరి ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కూరెళ్ల మహేష్ కుమార్, నీల వెంకటేష్, దామల్ల సత్తాన్న, మోడీ రాందేవ్, అనంతయ్య, రాజేందర్, గంధమళ్ళ శ్రీనివాస్ , నిఖిల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

అంజనాపురి, మానస నగర్ కాలనీల్లో

# పోలీసుల 'కార్డన్ అండ్ సెర్చ్'



విశ్వంభర, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు, నేర నియంత్రణ, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో సోమవారం తెల్లవారుజామున సూర్యాపేట రూరల్ పరిధిలోని అంజనాపురి,మానస నగర్ కాలనీల్లో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్ మరియు సుమారు 80 మందికి పైగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కాలనీలోని ప్రతి నివాసాన్ని, ప్రతి వ్యక్తిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలైన రాజస్థాన్ మరియు మహారాష్ట్రల నుండి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్న కూలీల వివరాలను సేకరించి, వారి నేపథ్యాన్ని పరిశీలించారు. ఈ సోదాల సందర్భంగా సరైన ధృవీకరణ పత్రాలు లేని 26 ద్విచక్ర వాహనాలను మరియు 6 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం, పోలీసులపై నమ్మకాన్ని, ధైర్యాన్ని పెంపొందించడం ఈ కార్డన్ అండ్ సెర్చ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులు క్లిక్ చేయడం, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు పంచుకోవడం వంటివి చేయకూడదు. యువతను పెడదోవ పట్టించే డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి. రోడ్డు భద్రత: వాహనదారులు రోడ్డు ప్రయాణ సమయాల్లో ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. స్వీయ రక్షణ చర్యలలో భాగంగా ప్రజలు వ్యాపారులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ప్రజలు తమ పరిసరాల్లో ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డీఎస్పీ కోరారు.

## కిష్టమ్మగుడి తండాలో ఎపుస్తకాల పంపిణీ

విశ్వంభర , పరిగి: మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో కిష్టమ్మ గుడి తండా ప్రభుత్వ పాఠశాలలో చిన్నారుల భవితకు బాటలు వేస్తూ,అక్షర జ్ఞానాన్ని అందించే వేళ, మన బడిలో వార్డు కౌన్సిలర్ అయ్యూబ్ హబీబున్నీస పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందరికీ విద్య అందాలనే ఆకాంక్షతో సరికొత్త పుస్తకాలు విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. భావి భారత పౌరులుగా ఎదగాలని,పిల్లలందరినీ ఆశీర్వదించారు. ఈ పుస్తకాలతో జ్ఞానాన్ని పెంచుకుంటూ,గొప్ప స్థాయికిచేరుకోవాలని, ప్రతి విద్యార్థిఉన్నతమైన,భవిష్యత్తును సొంతం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

## కమాన్‌పూర్ గ్రామాభివృద్ధిపై సమావేశం



విశ్వంభర, కమాన్‌పూర్: కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామాభివృద్ధి పై సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామంలోని పలు అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశంపై వార్డు సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందేలా సమన్వయంతో పనిచేయాలని కోరారు. అలాగే రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డు సభ్యులు తమ తమ పరిధిలో అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాల సమయంలో పారిశుద్ధ్యం, తాగునీటి సంరక్షణ, దోమల నివారణ, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రాము, ఉపసర్పంచ్ రఫీక్ , వార్డు సభ్యులు గోడిశెల లింగస్వామి, మెరుగు కుమార్, పచ్చునూరి రాజ్‌కుమార్, గుంజపడుగు నవీన్,తూటి రాజు, కమ్మగొని మౌనిక, మేడగొని సత్యమ్మ, గొట్టే సరిత, బొగే పద్మ, మిట్ట సందీప్,పాల్గొన్నారు.

## 18న జర్నలిస్టుల 'ఛలో హైదరాబాదు'

విశ్వంభర, హైదరాబాదు : జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటలకు హైదరాబాదు గన్ పార్క్ నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందని వెల్లడించారు. రాష్ట్రం నలుమూలల నుంచి జర్నలిస్టులు, పత్రికల నిర్వహకులు, కేబుల్ టీవీ నిర్వాహకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు అన్యాయం జరుగుతోందని, రెండేళ్లుగా ప్రకటనల బిల్లులు చెల్లించలేదని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, అన్ని మీడియా సంస్థలకు ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు, భీమా సౌకర్యాలు కల్పించాలని, ఇళ్ల స్థలాలు, పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు.